

సమయానికి రాదు.. బడికి చేరుకోం

రామడుగు: నిత్యం సమయానికి రావాల్సిన ఆర్టీసీ బస్సు ఆలస్యంగా వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని వెదిర గ్రామం నుంచి నిత్యం రామడుగు మోడల్ స్కూల్‌కు విద్యార్థులను తీసుకెళ్లడానికి కరీంనగర్ -2వ డిపోకు చెందిన బస్సు ఉదయం వచ్చేంది. ఇటీవల ఆర్టీసీ అధికారులు జగిత్యాల డిపో నుంచి బస్సును కేటాయించారు. సకాలంలో బస్సు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సకాలంలో రాక విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోందని బస్సు సకాలంలో వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పట్నం నుంచి పల్లెకు కూరగాయలు

గన్నేరువరం: కాలానికి అనుగుణంగా పంటల సాగు మారుతోంది. మరోవైపు వాతావరణ పరిస్థితులతో సాగులో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పల్లె నుంచి పట్నానికి రైతులు కూరగాయలు తీసుకెళ్లి విక్రయించేవారు. అధిక వర్షాలతో కూరగాయలు సాగుకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో టమాట, మిర్చి ధరలు ఎన్నడూ లేని విధంగా వారం క్రితం వరకు వినియోగదారులకు దడ పుట్టించాయి. గతంలో వ్యాపారులు గ్రామాల్లో కూరగాయలు కొనుగోలు చేసి పట్టణాల్లో విక్రయించేవారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి ఆటోల్లో తీసుకవచ్చి ఆయా గ్రామాల్లో జరిగే వారసంతలో విక్రయిస్తున్నారు. ఇటు వ్యాపారులకు, అటు ఆటో యాజమానులకు మంచి గిరాకీ ఏర్పడింది. ప్రస్తుతం టమాట, మిర్చి ధరలు తగ్గడంతో వినియోగదారులకు ఉపశమనం కలిగింది. ధరలు దగ్గడంతో కూరగాయల వినియోగం పెరుగుతోందని వ్యాపారులు అంటున్నారు.



కరీంనగర్ నుంచి గుండ్లపల్లి మీదుగా గన్నేరువరం వెళ్తున్న కూరగాయల ఆటో

హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు



ఫిర్యాదు పత్రాన్ని చూపుతున్ననాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను వేరేచోటికి మార్చాలని కోరుతూ బుధవారం టీఎస్ఎస్ఎఫ్ నాయకులు హైదరాబాద్‌లోని హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సమీపంలో రైస్‌మిల్లులు ఉండటంతో విద్యార్థులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి శివానంద్, కార్య నిర్వాహక కార్యదర్శి గణేష్, హరికృష్ణ, తెలుగు యువత సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్యాంసుందర్ ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

- పరామర్శ

హుజూరాబాద్: మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మామ గందె సాంబయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పరామర్శించారు. ఈయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

క్లుప్తంగా

రోడ్డు మరమ్మతు చేపట్టాలి

వీణవంక: మండలంలోని కనపర్తి–వీణవంక గ్రామాల మధ్య ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు తెగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులు గండ్లుపడ్డాయని, అదుపుతప్పితే ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని, తాత్కాలికంగా మట్టి పోసి వదిలేశారని, మళ్లీ వార్షలు కురుస్తే మట్టి కొట్టుకుపోతుందని వెంటనే శాశ్వత పనులు చేపట్టాలని కోరారు.

కృత్రిమ అవయవ పరికరాల కోసం పేర్ల నమోదు

చొప్పదండి: మండల పరిషత్‌లో బుధవారం కృత్రిమ అవయవ పరికరాల కోసం అర్హులైన దివ్యాంగుల పేర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చిలుక రవీందర్ మాట్లాడుతూ వికలాంగుల సహాయ పథకం ద్వారా మంజూరయ్యే పరికరాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీవో కస్తూరి, పర్యవేక్షకులు శ్రవణ్‌కుమార్‌రావు, శ్వేత, శివక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం



సన్మానిస్తున్న మేడిపల్లి సత్యం

గంగాధర: ఇటీవల ఎస్సై ఫలితాల్లో సివిల్ ఎస్సైగా ఉద్యోగం సాధించిన మధురానగర్ గ్రామానికి చెందిన యువకుడు అరుణ్‌కుమార్‌ను టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం బుధవారం సన్మానించారు. యువకులు పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించగలరని పేర్కొన్నారు. వెంట నాయకులు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్, వొడ్నాల యగ్నేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కే మద్దతు



సమావేశంలో సంఘం నాయకులు

చొప్పదండి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే మద్దతు ప్రకటిస్తున్నామని పట్టణంలోని కర్ర, ఇనుము పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బైరం పద్మయ్య ఆధ్వర్యంలో బుధవారం సంఘం సభ్యులు పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సమావేశమై సీఎంగా కేసీఆర్ ఉండాలనే ఉద్దేశంతో మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

వంటగది నిర్మాణం పరిశీలించిన ఎంఈవో



పనులు పరిశీలిస్తున్న ఎంఈవో వేణుకుమార్

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట పాఠశాలలో మనఊరు–మనబడి నిధులు రూ. 14 లక్షలతో నిర్మిస్తున్న భోజనశాల పనులను బుధవారం మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మండల ఏఈ సచిన్‌ను కోరారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సాయిలుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిపాక మల్లేశం పలువురు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాలేదు



ఇళ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను బుధవారం కరీంనగర్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు నాగిశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు. పనులు ప్రారంభించి ఏళ్లు గడిస్తున్నా నిర్మాణం పూర్తికాకుండానే కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఎప్పుడు అందజేస్తుందని ప్రశ్నించారు. తక్షణం పూర్తి చేసి అందించకుంటే కాంగ్రెస్ ఆధర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, యూనిస్, మల్లికార్జున్, చంద్రయ్య, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, సత్యం, మల్లేశం, భూమయ్య, ఆంజనేయులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓర్వలేకే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



సర్పంచ్, ఎంపీటీసీలతో ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం: రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మానకొండూర్‌లో బుధవారం శంకరపట్నం మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా మూడోసారి గెలిపిస్తామని సర్పంచులు, ఎంపీటీసీలు మద్దతు పలికారు. గులాబీ పార్టీకి ఎదురులేదని, కార్యకర్తలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ఓర్వలేకే కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు సంజీవరెడ్డి, విజయకుమార్, రంజిత్‌రావు, సంపత్, భద్రయ్య, రవి, రాజయ్య, కిషన్‌రావు, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, మొయిన్, సంపత్, తిరుపతయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మండలంలోని పలువురు యువకులు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు, మహిపాల్, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

19న తపస్ ఆధ్వర్యంలో ధర్నా



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

చొప్పదండి: ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల సాధన కోసం ఆగస్టు 19న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తపస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నమనేని రంగారావు కోరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదుతో పాటు ఆర్నకండలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... తక్షణం పీఆర్‌సీ కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించడం, పీఆర్‌సీ పేస్కేల్‌లో స్కూల్ అసిస్టెంట్లకు, ఎస్‌జీటల మధ్య వ్యత్యాసం తగ్గించడం, పాఠశాలల్లో స్కావెంజర్ల నియామకం, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తకొండ సాయన్న, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, హరిచరణ్, రంగోజు శ్రీనివాస్, సుదర్శనం, హరిత, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

రామడుగు: ఉపాధ్యాయులకు అందజేయాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణం మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా రవీంద్రాచారి, పిన్నింటి తిరుపతిరావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కొన్నాళ్లుగా ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్ పార్ట్ ఫైనల్‌లోన్లు, సరెండర్‌లీవు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సీపీఎస్ బకాయిలు ఉపాధ్యాయుల ఖాతాలకు జమ చేయడంలేదని, వీటిని వెంటనే క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్, సాన కిషన్, వెంకటస్వామిలు పాల్గొన్నారు.



సభ్యత్వాలు అందిస్తున్న ఎస్టీయూ నాయకులు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

గన్నేరువరం: అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో గుండ్లపల్లి, గునుకులకొండాపూర్, చీమలకుంటపల్లె గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు, ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడారు. మెట్ట ప్రాంతం గన్నేరువరం మండలం కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలమైందన్నారు. సాగు విస్తీర్ణం పెరిగిందని, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలతో పాటు ఆసరా పెన్షన్లు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. మూడోసారి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తీగల మోహన్‌రెడ్డి, గూడెల్లి అంజనేయులు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చింతల రవి, కోఆప్షన్ సభ్యుడుఉ మహ్మద్ రఫీ, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి అనిల్, న్యాలపట్ల శంకర్, బామండ్ల తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, నాయకులు న్యాత సుధాకర్, కర్ర కొమురయ్య, ఉప సర్పంచ్ ప్రకాష్ పాల్గొన్నారు.

‘డబుల్ బెడ్‌రూం ఇళ్ల హామీ గాలికి వదిలేశారు’

జమ్మికుంట: పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల హామీ గాలికి వదిలేసి, గృహలక్ష్మి పథకంతో ప్రభుత్వం ప్రజలను మళ్లీ మోసం చేస్తోందని హుజూరాబాద్ నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సజ్జద్ మహమ్మద్ ఆరోపించారు. బుధవారం సాయంత్రం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి అంటే మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమేనా అని ప్రశ్నించారు. ఉపఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే నియోజవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేంద్రం నిధులు ఎంత ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాటలు కాగితాలకే పరిమితమయ్యాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయని పక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇళ్లను ఆక్రమించి పంపిణీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోడేటి భిక్షపతి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య, చిట్యాల శంకర్ హరీశ్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతరం నిర్వహించాలి

సైదాపూర్: పదేళ్లుగా నిరుపేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఎదురు చూశారని, ఎన్నికల ముందు ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం తక్కువ గడువులో దరఖాస్తులు తీసుకొని ముగించడం సరికాదని, గృహలక్ష్మి పథకాన్ని నిరంతరం నిర్వహించాలని డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఇల్లులేని నిరుపేదల దరఖాస్తులు నిరంతరం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షలు కూడా పెరుగుతున్న సిమెంటు ధరలకు కూడా సరిపోదన్నారు. కనీసం రూ. 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన



రేకొండలో ఈవీఎంపై ఓటేసే విధానం వివరిస్తున్న ఆర్ఐ రాజు

చిగురుమామిడి: మండలంలోని రేకొండ, చిగురుమామిడి గ్రామాల్లో బుధవారం ఈవీఎంల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిగురుమామిడి రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటు ఆవశ్యకత, వినియోగం వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు పిట్టల రజిత శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్, ఉపసర్పంచ్ ముక్కెర పద్మసదానందం, ఆర్ఐ పూదరి రాజు, బూతు లెవల్ ఆఫీసర్లు రేణుక, తిరుమల,లతపలువురు పాల్గొన్నారు.

5కే రన్ విజయవంతం చేయండి

చిగురుమామిడిలో 19వ తేదీన 5కే రన్ నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తహసీల్దార్ నరేందర్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐ ఓటు ఫర్ షూర్ అనే నినాదంతో చేపట్టే రన్‌లో కొత్త ఓటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొనాలన్నారు. ఈసందర్భంగా మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఖాజమొయినొద్దీన్, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ఎస్సై సామల రాజేశ్, ఆర్ఐలు రాజు, శైలజ, ఇతర సిబ్బంది ఉన్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



హుజూరాబాద్: వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్: మాజీ ప్రధాని, అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బీజేపీ నాయకులు బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ సమీపంలో వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ పురోగతి, అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని, దేశం ప్రగతి వైపు పరిగెత్తడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, వెంకటరెడ్డి,నల్ల సుమన్, నాయకులు శ్రీనివాస్,దేవేందర్ రావు, వినయ్, ప్రభాకర్, శ్రీనివాస్, వేణు, రమేష్, శశిధర్, సంజీవ్, సంజీవరెడ్డి, చైతన్య రెడ్డి, సారయ్య, విజయ్, భాస్కర్ యాదవ్, నాగరాజు, కేశవ్, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బుధవారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారీ, అప్పని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి, సొన్నాకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, కత్తి ప్రభాకర్, కోటేశ్వర్, రమేశ్ పటేల్, అశ్విని తేజ, బలరాం, అనిల్ మహేశ్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు ఉపకారవేతనాలు



ఉపకార వేతనాలు అందిస్తున్న అశోక్‌కుమార్

రామడుగు: ఉత్తమ ప్రతిభ చూపిన మండలంలోని కేజీబీవీ విద్యార్థులకు కెనరా బ్యాంకు వారు ఉపకార వేతనాలను మంజూరు చేయగా బుధవారం వెదిర బ్రాంచ్ మేనేజర్ ఎం.అశోక్‌కుమార్ అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖిరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరో తరగతి వైష్ణవి, గీతికకు రూ. 2,500, 8,9,10వ తరగతుల నుంచి జెస్సీ, లత, షర్మిలకు రూ. ఐదువేల చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకల్లో జమ్మికుంట కళాకారులు



జమ్మికుంట: హైదరాబాద్ గోల్కొండ కోట వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జమ్మికుంటకు చెందిన కోలాట బృందం కళాకారులు మంగళవారం ప్రదర్శన ఇచ్చారు. పట్టణానికి చెందిన 60 మంది కోలాట బృందం ఇన్‌చార్జి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో కోలాటం, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా కళాకారులు మాట్లాడుతూ పంద్రాగస్టు వేడుకల్లో కోలాట ప్రదర్శన ఇవ్వడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



వివిధ గ్రామాల లబ్ధిదారులతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: కులవృత్తులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, బోయినిపల్లి, మల్యాల, కొడిమ్యాల మండలాల నుంచి బీసీబందు పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు బుధవారం బూర్గుపల్లి గ్రామంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణల ఎదుగుదలకు బీసీ బంధు పథకం ద్వారా ప్రభుత్వం లక్ష రూపాయలు అందజేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. వ్యవసాయానికి సాగునీరందించడంతో పాటు రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం



రామడుగు: దరఖాస్తులు తీసుకుంటున్న నాయకులు

వీణవంక: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సీఎం కేసీఆర్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల్లో బుధవారం బీజేపీ పల్లెబాట కార్యక్రమంలో మాట్లాడారు. బీజేపీ శ్రేణులు గ్రామ, వార్డులో పర్యటించి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా మోసం చేస్తున్న తీరుకు నిరసనగా అర్హులైన లబ్ధిదారులనుంచి వివిధ రకాల దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రేషన్ కార్డులను అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని, గురువారం జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నామని ప్రకటించారు. పార్టీ మండల అధ్యక్షుడుఆదిరెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గౌతంరెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారాజు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

గంగాధర: రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఓట్ల కోసం వాడుకుంటూ పథకాల పేరుతో మోసం చేస్తుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి అన్నారు. దళితబంధు, మూడెకరాల భూమి, గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ దళితుల నుంచి బుధవారం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. నాయకులు శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో బుధవారం దళిత కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం దళితులను అన్ని విధాలుగా మోసం చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. నాయకులు జితేందర్, శ్రీనివాస్, రాము, లక్ష్మణ్, వెంకట్ పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్లు, దుస్తులు పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న జగదీశ్వర్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్, హెచ్ఎం కె. రజని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె. నీరజ, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వేల్పుల రత్నం, ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో చీరలు, కండువాలను బుధవారం గంగిశెట్టి జగదీశ్వర్ ఆశ్రమం చైర్మన్ అయిత జనార్దన్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ పి.ఆదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ సర్వే

సైదాపూర్: మండలంలోని సైదాపూర్ పంచాయతీ పరిధి బొత్తల్లపల్లి, గొడిశాల గ్రామాల్లో తహసీల్దార్ మంజుల బుధవారం గృహలక్ష్మి సర్వే చేశారు. సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.మూడు లక్షలు ఇస్తుందని, అందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ప్రకటన మేరకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితా ప్రకారం తహసీల్దార్ మంజుల ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు.